# అభివృద్ధికి అండగా నిలువాలి



హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

## ● నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

హుజూర్‌నగర్, నవంబర్ 17 : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంలోని అన్ని వార్డుల్లో శుక్రవారం ప్రచారం చేశారు. 21వ వార్డులో ఎమ్మెల్యే సతీమణి రజిత ప్రభుత్వ సంక్షేమ పథకాలు , మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మా నసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.

మఠంపల్లి : ప్రజలందరూ అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తల్లి సత్యవతి కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని మంచ్యాతండాలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రమణానాయక్, శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ వివరిస్తూ ఎమ్మెల్యేగా సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ ముడావత్ పార్వతీ కొండానాయక్, బీఆర్‌ఎస్ నాయకుడు బాలాజీనాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : రాష్ట్రంలో 50ఏండ్ల వెనుకబాటును దశాబ్ద కాలంలో రూపుమాపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బాణోతు రమణానాయక్ అన్నారు. మండలంలోని మంచ్యాతండాలో శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారెంటీ లేని గ్యారెంటీ హామీలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలో 3,500తండాలను గ్రామ పంచాయతీలు చేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గిరిజనులు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులతో పాటు పలు నామినేటెడ్ పదువులు అనుభవిస్తున్నారన్నారు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంట్, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ పథకాలను మ్యానిఫెస్టోలో పెట్టిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు గులాబీ జెండానే అండ అన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని మరోసారి గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ జగన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ ఎంపీపీ కొండానాయక్, బీఆర్‌ఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌నాయక్, బాలాజీనాయక్, రవీందర్‌నాయక్, కోట నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కార్మిక సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మండలంలోని వివిధ రంగాల కార్మికులను కలిసి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు పుసులు నరేశ్, కార్మికులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితోనే సాధ్యమని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో శుక్రవారం ఆయన మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఉప ఎన్నికలో ప్రజలు ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించుకోవడంతో రూ.4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారని కొనియాడారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో కొణతం ఆదిరెడ్డి, సుందరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, శంకర్, సైదా, రాంరెడ్డి, నటరాజ్, గిరి, రాము, నారాయణ, బషీర్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : అభివృద్ధి చేసే వారికి ఓటర్లు అండగా నిలవాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు సంబంధించిన డోర్ పోస్టర్‌ను చూపుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో ఏ నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేశారన్నారు. కావున మరోసారి ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మరింత అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు, అనంతరం గరిడేపల్లి, రాయినిగూడెం గ్రామాల్లోనూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కీత రామారావు, ఏఎంసీ డైరెక్టర్ పిడమర్తి అంజి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య, రాయినిగూడెం బెక్కం విజయ్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం, మర్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమా రంజాన్, అన్నెం శిరీష, నాయకులు అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్ భాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ● మేళ్లచెర్వు మండలం రేవూరులో చేరికలు

మేళ్లచెర్వు, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని రేవూరు గ్రామంలో కాంగ్రెస్, టీడీపీ నుంచి పలువురు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేసి ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల అన్నపూర్ణమ్మ, ఉపసర్పంచ్ వెంకటగిరి, తుమ్మల శ్రీను, గిరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మఠంపల్లి : మంచ్యాతండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతి



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నేరేడుచర్ల : 1వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మఠంపల్లి : ఆటో కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



గరిడేపల్లి : కీతవారిగూడెంలో హమాలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# కుష్ఠు రహిత సమాజానికి కృషి చేయాలి



అవగాహన కల్పిస్తున్న డీపీఎంఓ సకలరెడ్డి

మఠంపల్లి, నవంబర్ 17 : కుష్ఠు రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని స్టేట్ టీం డీపీఎంఓ సకలరెడ్డి అన్నారు. కుష్ఠు వ్యాధి నిర్మూలన దినోత్సవంలో భాగంగా శుక్రవారం ఆయన వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి మచ్చలు ప్రాథమిక దశలో గుర్తించి ఎండీటీ చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా రోగిని కాపాడుకోవచ్చన్నారు. ఎండీటీ చికిత్సతో ఎలాంటి దుష్ప్రభావం తలెత్తని వైద్యం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నర్సింహారెడ్డి, మేరీ, అరుణ, థోమస్, సతీశ్, ఏపీఎంఓ విజయభాస్కర్, వైద్యాధికారి సుధాకర్‌నాయక్, సిబ్బంది బెల్లంకొండ శ్రీనివాస్‌రావు, ఆర్.భాస్కర్ పాల్గొన్నారు.

# ఆర్మీ క్విజ్ పోటీల్లో ‘తేజ’ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, నవంబర్ 17 : కార్గిల్ యుద్ధం జరిగి 25ఏండ్లు పూర్తైన సందర్భంగా హైదరాబాద్ నగరంలోని గోల్కొండలో భారత సైనిక దళం శుక్రవారం నిర్వహించిన బాటిల్ ఆఫ్ మైండ్ క్విజ్ పోటీలో తేజ విద్యాలయ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉస్తే రమాసోమిరెడ్డి తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన తేజ విద్యాలయ 8వ తరగతి విద్యార్థులు సునంద, సృజన్, సహారా, రేఖాశ్రీ జట్టుకు మిలటరీ అధికారి సదాన బహుమతులు అందించారు. విజేతలను ఉపాధ్యాయులు, పట్టణ పెద్దలు, విద్యార్థులు అభినందించారు.



బహుమతులు స్వీకరిస్తున్న క్విజ్ విజేత తేజ విద్యాలయ జట్టు